క్లుప్తంగా

రైతు బీమా పథకానికి దరఖాస్తులు

నెన్నెల: రైతు బీమా పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు 2023 సంవత్సరం బీమా కోసం 2023 జూన్ 18వ తేదీ వరకు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ బుక్కుల రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు వయో పరిమితి 18ఏళ్ల నుంచి 59ఏళ్లు ఉన్న రైతులు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు ఆధార్‌లింక్ అయిన ఫోన్ నంబర్‌ను మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ కార్యాలయంలో ఏఈవోలకు నేరుగా అందజేయాలని వివరించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి చేయూత

మంచిర్యాలటౌన్: మంచిర్యాలకు చెందిన పేద విద్యార్థిని డి.సాయి వెన్నెల కరీంనగర్‌లోని చల్మెడ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతుండగా ఆమెకు బీఎస్‌రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ విద్యార్థినికి ఎంబీబీఎస్‌కు అవసరమైన పుస్తకాలతో పాటు ఇతరాత్ర సామగ్రిని కొనుగోలు చేసేందుకు ఈ సాయాన్ని అందించినట్లు తెలిపారు.

మహిళలను గౌరవించాలి

నస్పూర్: ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మంచిర్యాల షీ టీం ఎస్సై సౌమ్యరెడ్డి తెలిపారు. పట్టణంలోని కేజీబీవీలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. పాఠశాల ఎస్‌ఓ మౌనిక, షీటీం సిబ్బంది, టీచర్స్ పాల్గొన్నారు.

బోనాల పండుగ


వివిధ వేషధారణలో విద్యార్థులు

కోటపల్లి: బమన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగను హెచ్‌ఎం బుచ్చన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బుచ్చన్న మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని తెలి పారు. పోతురాజుల, విధాత్రి వేసిన శివసత్తు ల వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

రజకుల బోనాల జాతర..

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని అరుణక్కనగర్‌లో రజకులు బోనాల జాతరను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వారి కులదైవం మాడేలయ్యకు మొక్కలు పెట్టి బోనాలు సమర్పించారు. సమితి జిల్లా అ ధ్యక్షులు బాపు మాట్లాడారు. సమితి అధ్యక్షు డు రవీందర్, ప్రధాన కార్యదర్శి పుట్టపాక తిరుపతి, గ్రామాధ్యక్షులు బక్కయ్య ఉన్నారు.

14న గుండా మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్ ప్రారంభం



బెల్లంపల్లి: దివంగత సీపీఐ నేత, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరున మెమోరియల్ ట్రస్ట్‌ను ప్రారంభించనున్నట్లు ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ గుండా సమత తెలిపారు. బుధవారం ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ప్రముఖులకు ఆహ్వానం అందజేశారు. ఈ నెల 14న బెల్లంపల్లి సింగరేణి కళావేదికలో మల్లేష్ జయంతిని నిర్వహిస్తున్నామని, అలాగే ట్రస్ట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

జీరో ఖాతాలు..

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్‌బీఐ సర్వీస్ పాయింట్ ద్వారా జీరో అకౌంట్ ఖాతాలను గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించినట్లు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కన్నెపల్లి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు జీరో అకౌంట్ ఖాతాలను తీసుకోవాలన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫొటోలను వెంట తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామదేవతల ఊరేగింపు

నెన్నెల: మండల కేంద్రంలోని పురవీధుల్లో మన్నెగూడెం, దుబ్బగూడెం గ్రామదేవతలైనా భీమన్న, లక్ష్మీ దేవరలను గిరిజనులు బుధవారం ఊరేగించారు. గడపగడప నుంచి బియ్యం, బంగారం(పసుపు)ను భక్తుల నుంచి స్వీకరించారు. గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. సల్లంగా చూడాలని వేడుకున్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


బెల్లంపల్లి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


నెన్నెల మండల కేంద్రంలో..


వేమనపల్లి: దిష్టిబొమ్మ దహనం చేస్తూ..

బెల్లంపల్లి: రైతాంగానికి ఉచిత విద్యుత్ సరఫరాపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపర్చారని బుధవారం బెల్లంపల్లిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. బెల్లంపల్లి పోశమ్మ గడ్డ చౌరస్తా వద్ద రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ టి.సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ బెల్లంపల్లి మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి లక్ష్మణ్, మాజీ ఎంపీపీ సుభాష్‌రావు ఉన్నారు.

నెన్నెల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాగర్‌గౌడ్, రైతు సమితి అధ్యక్షుడు అశోక్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, ఆత్మ చైర్మన్ సున్నం రాజు, కో–ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం పాల్గొన్నారు.

భీమిని: మండలంలో బెల్లంపల్లి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ నిరంజన్‌గుప్తా, కన్నెపల్లిలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయిని రంగరావు ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.


భీమిని: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వేమనపల్లిలో...

వేమనపల్లి: మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


చెన్నూర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


బెల్లంపల్లి: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తూ..

బెల్లంపల్లి: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం బెల్లంపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. టీపీసీసీ సభ్యుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసినందుకు నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఇందులో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు ఎం.మల్లయ్య, దేవసాని ఆనంద్, గాలి శ్రీనివాస్, బండిరాము, మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జైపూర్‌లో

జైపూర్: రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి దిష్టి బొమ్మలను దహనం చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఫయాజోద్దీన్, యువజ విభాగం అధ్యక్షులు ఆసంపల్లి శ్రీకాంత్, నాయకులు జాగటి గోపాల్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


జైపూర్ మండల కేంద్రంలో..

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం...

చెన్నూర్: రైతులకు ఉచిత విద్యుత్ విషయం పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు టీపీసీసీ సభ్యులు నూకల రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరజ్, లక్ష్మణ్, ఖలీల్, నారాయణ, అశోక్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం


జన్నారం: విద్యార్థులతో నాయకులు


వేమనపల్లి: ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు



నెన్నెల: విద్యార్థులతో పీడీఎస్‌యూ నాయకులు

నెన్నెల/మంచిర్యాలఅర్బన్/కోటపల్లి/చెన్నూర్/భీమారం/దండేపల్లి/జన్నారం: పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లోని స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ మంచిర్యాల జిల్లాలో విజయవంతమైంది. ఇందులో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కుర్మ మనోహర్, ఎస్ఎఫ్ఐ కోటపల్లి మండల కార్యదర్శి అనిల్, నాయకులు సునిల్, కేశవ్, అవినాష్, రమ, మంచిర్యాల జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నీగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, చెన్నూర్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాగం శ్రీకాంత్, సీపీఎం జన్నారం మండల కార్యదర్శి దాసరి తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సయిద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సయ్యద్, మండల అధ్యక్షులు రాకేష్, సీపీఎం నాయకులు అబ్దుల్లా పాల్గొన్నారు.



కోటపల్లి: నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



చెన్నూర్: స్కూళ్లు బంద్ చేయిస్తున్న నాయకులు


మంచిర్యాలఅర్బన్: మాట్లాడుతున్న శ్రీకాంత్

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన


బెల్లంపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట..


మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు బుధవారం బెల్లంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన, నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పంచాయతీల నుంచి సామూహికంగా తరలివచ్చిన కార్మికులు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఏళ్ల తరబడి నుండి కనీస వేతనాలకు నోచుకోకుండా విధులు నిర్వహిస్తున్న తమను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు...

జైపూర్: గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేశ్ తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారం 7వ రోజుకు చేరింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఫయాజ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

భీమిని: తమ సమస్యలను పరిష్కరించాలంటూ భీమిని, కన్నెపల్లి మండలాల్లోని పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. బుధవారం భీమిని, కన్నెపల్లి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. భీమిని, కన్నెపల్లి మండలాల్లోని పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలని జిల్లా కాంగ్రెస్ నాయకురాలు రామిళ్ల రాధిక అన్నారు. జీపీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. నాయకులు కోట రవి

విద్యుత్ సమస్యలు తీర్చడంలో విఫలం

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సభ్యులు

జన్నారం: మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారని ఇందన్‌పల్లి, కామన్‌పల్లి ఎంపీటీసీలు శ్రీలత, మాధురిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ సరోజన ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామాల్లో చిటికిమాటికి కరెంట్ పోతుందని, ఫోన్ చేస్తే విద్యుత్ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ట్రాన్స్ కో ఏఈ లచ్చన్న సమాధానమిస్తూ విద్యుత్ సమస్యలు మేజర్‌గా ఉన్న గ్రామాల్లో త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టిటి ఇంజక్షన్‌లు లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను వెళ్తున్నారని వైస్ ఎంపీపీ వినయ్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు ఆరోపించారు. ప్రభుత్వ వైద్యురాలు ఉమాశ్రీ మాట్లాడుతూ టిటి ఇంజక్షన్‌ల కొరత ఉందని, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సర్వసభ్య సమావేశానికి ముందు పదో తరగతి ఫలితాలలో పది జీపీఏ ఫలితాలు సాధించిన కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి ప్రభాకర్, వందశాతం ఉత్తీర్ణత సాధించిన కామన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్‌లను సభ్యులు సన్మానించారు.

కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా రమేశ్


నియామక పత్రం అందుకుంటున్న రమేశ్

నెన్నెల: కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా నార్వాయిపేటకు చెందిన లావుడియా రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గుండ్లసోమారం ఎంపీటీసీ దాగం రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి రమేశ్‌కు బుధవారం నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అధ్యక్ష పదవీ బాధ్యతలు కట్టబెట్టిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సురేఖ, ఏఐసీసీ సభ్యుడు ప్రేంసాగర్‌రావు, నాయకులు తాళ్ల సంపత్‌రెడ్డి, ముడిమడుగుల మహేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రాజకీయ ప్లీనరీ సక్సెస్ చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: 60మంది బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలనే డిమాండ్‌తో ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో నిర్వహించే బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు భవన్‌లో బుధవారం ప్లీనరీ పోస్టర్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి చంద్రమోహన్‌గౌడ్, ఉపాధ్యక్షులు సాగర్‌యాదవ్, పట్టణ కన్వీనర్ గుండోజు రమేశ్ బాబు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కిరణ్, చెన్నూర్ టౌన్ యూత్ అధ్యక్షులు అంగల సతీష్‌గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల సతీష్, మండల ఇన్‌చార్జి జమాల్, వేముల శ్రీనివాస్, తౌసిఫ్ పాల్గొన్నారు.

మండల టాపర్‌కు సన్మానం


సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థ నాయకులు

జన్నారం: మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మండల టాపర్ శ్రీరాముల సంహితను జాడి మురళి దంపతులు వారి అమ్మనాన్నల జ్ఞాపకార్థం బుధవారం సన్మానించారు. అనంతరం రూ.10,116లు నగదు అందజేశారు. ఈ సందర్భంగా మురళి దంపతులు మాట్లాడుతూ అమ్మనాన్నల ఆశీర్వాదం కోసం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఎన్‌సీసీ అధికారి రాజమౌళి, విద్యార్థిని తండ్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రూ.3కోట్ల రుణాలు


చెక్కు అందిస్తున్న బ్యాంక్ అధికారులు

జైపూర్: మండలంలోని కుందారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు రుణ వితరణ కార్యక్రమంలో భాగంగా 47 సంఘాలకు రూ.3కోట్ల రుణాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ మురళి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుందారం బ్యాంకు మేనేజర్ సంతోశ్రీ వాస్తవ, ఫీల్డ్ ఆఫీసర్ సంతోశ్, ఏపీడీ శ్రీనివాస్, డీపీఎం స్వర్ణలత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన జిల్లపెల్లి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుంటుంబానికి మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు రూ.5వేల ఆర్థిక సాయం పంపగా వాటిని స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, రవి కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు.

కాంగ్రెస్ శ్రేణుల సత్యాగ్రహ మౌన దీక్ష


లక్సెట్టిపేట: దీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు


బెల్లంపల్లి: నోటికి నల్లగుడ్డ కట్టుకుని నిరసనలో..


చెన్నూర్: మౌన దీక్షలో కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యాగ్రహ మౌన దీక్షను చేపట్టారు. బజారుఏరియాలో ఉన్న పట్టణ కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నోటికి నల్ల వస్త్రం కట్టుకుని దీక్ష చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలోని బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పాలనసాగిస్తోందని విమర్శించారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యతాన్ని కుట్ర పూరితంగా తొలగించారన్నారు. బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ బండి ప్రభాకర్, రాష్ట్ర మహిళ కార్యదర్శి రొడ్డ శారద, డీసీసీ ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు బాకం మల్లేష్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల దీక్ష

లక్సెట్టిపేట: మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం గాంధీచౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగా ఇటువంటి చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు పింగిలి రమేష్, పట్టణాధ్యక్షుడు ఎండీ ఆరీఫ్, నాయకులు చింత అశోక్, రాజు, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, శ్రీధర్, రాజేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ దీక్ష...

జన్నారం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముజాఫర్ ఆలీఖాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ బెయిల్ పిటిషన్ గుజరాత్ కోర్టు తిరస్కరించడం దారుణమన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇస్సాక్, నందు నాయక్, ఆజాద్, శ్రీను, మహేష్, రాజేష్, రాజేశ్వర్, రాజ్‌కుమార్, రియాసత్ ఆలీ పాల్గొన్నారు.

దరఖాస్తులు..

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఐటీఐలో మిగిలిన సీట్ల కోసం విద్యార్థులు రెండో దఫా అడ్మిషన్లకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ దేవానంద్ బుధవారం తెలిపారు. ఈ నెల 31వరకు దరఖాస్తు గడువు పొడగించారని పేర్కొన్నారు.